
SRI VISWAKSENA

శ్రీమతే విష్వక్సేనాయ నమః

సర్వ విఘ్నములు తొలగించు

# శ్రీవిష్వక్సేన వ్రతకల్పము

## పీఠిక

## మంగళాశాసనములు

శ్రీరంగ చంద్రమసమిందిరయా విహర్తుం
విన్యస్య విశ్వచిద చిన్నయనాధికారం ।
యో నిర్వహత్యనిశ మంగుళి ముద్రయైవ
సేనాన్య మన్య విముఖాః తమిహాశ్రయామః॥

సర్వశక్తి కలవాడు, సర్వజ్ఞుడు ఆ భగవానుడు, అజ్ఞులు, అశక్తులు జీవులందరు, వీరు అన్నీ పొందే యోగ్యత కలవారే. ఆయన అన్నీ అనుగ్రహించగలవాడే అయినా చూచే కంటికి చూడబడే ముఖానికి మధ్య చూపించే అద్దమెట్లు అవసరమో, అట్లే యిచ్చే ఆతనికి పుచ్చుకొనే జీవులకు మధ్య యిప్పించేవారొకరు అవసరమట, వారినే పురుషకారమంటారు. భగవంతునికి జీవులకు మధ్య ఉంటూ భగవంతుని అంతరంగిక పరివారమై తనకంటే



సమర్థుడీతడని భగవానునిచే అభిమానింపబడినవారు శ్రీవిష్వక్సేనులు. ఈ లీలా విభూతిలోని వారికి, అటు పరమపదంలోని స్వామికి మధ్యవర్తిగ శ్రీవిష్వక్సేనులే వ్యవహరిస్తారట. జీవులెన్ని మొఱలు పెట్టినా, భగవానునికి తీర్చేదమని ఉన్నా శ్రీ విష్వక్సేనుల అనుమతిలేనిదే ఏమీ చేయడట. సృష్టి నిర్వహణ బాధ్యత సంతటిని శ్రీవిష్వక్సేనులే నిర్వహిస్తూంటే శ్రీ భూదేవి మొదలగు పిరాట్టిమారులతో స్వామి పరమపద పుష్పోద్యానవనములలో విలాస విహారములు సాగిస్తూంటాడట. ఎప్పుడెవరిని సృజించుట, పదవులను మార్చుట, తొలగించుట ఒకటేమిటి జగత్ప్రపంచవ్యాపారమంతా శ్రీవిష్వక్సేనులు ఏది ఎట్లు జరగాలని నిశ్చయిస్తే, అట్లే అది కేవలము తన కనుసైగలతోనే అంగీకరిస్తాడట స్వామి. ఎంత విశ్వాసమో? ఎక్కడ ఉపద్రవములు సంభవిస్తే, ఏ అవతారమెత్తితే ఎంత కాలముంటే అది తొలగుతుందో నిర్ణయించి స్వామిని పంపే బాధ్యత శ్రీవిష్వక్సేనులదేనట. మనమెంత ఎత్తిగిపెట్టినా శ్రీవిష్వక్సేనులు ఆజ్ఞాపించకపోతే స్వామి కదలిరానే రాడట. అందుకే పరమపదాన్ని, విశ్వాన్ని పాలించే ప్రభువుగ శ్రీవిష్వక్సేనులుంటే ఆతని పాలనలో విహారకేళిసాగించే యువరాజులుగ శ్రీ శ్రియఃపతులుంటారట. సర్వదేవతలను

కేవలం తన అంగుళీ ముద్రతోనే నడిపెడి సర్వస్వామి శ్రీవిష్వక్సేనులు. శ్రీనివాసుడగు శ్రీమహావిష్ణువుయొక్క అనుగ్రహము కోరువారందరూ ఇక్కడ భూమిలోగాని, ఇతరలోకాలలోగాని తమపనులు నిర్విఘ్నముగ జరుగునట్లు భగవానుని ప్రార్థించువారందరూ ఆ భగవానుని తన స్వాధీనములోగల శ్రీవిష్వక్సేనునే ముందు ప్రార్థిస్తూ పూజించాలని శ్రీపాంచరాత్రాది ఆగమముల నిర్ణయం. సర్వ విఘ్న నివారకుడు, సర్వసేనానాయకుడు, తన పరివారంలో ఎందరో గజముఖులు గలవాడునూ అగు శ్రీవిష్వక్సేనుని విశేషముగా ఆరాధించు దినమే "భాద్రపద శుద్ధ చతుర్థీ తిథి" శైవ సంప్రదాయమ్మలు రుద్రుని కుమారుడగు గజాననుని ప్రముఖ్యుడుగ కాని సర్వేశ్వరుడగు శ్రీమన్నారాయణునికి చెందిన శ్రీవైష్ణవులందరూ జాతి కుల లింగ భేదములేక శ్రీవిష్వక్సేనునే ఆరాధింతురు.

ప్రతి భాద్రపద శుద్ధ చతుర్థి తిథిరోజున, ప్రతి కార్యక్రమమునకు ముందునూకూడ ఆయనని అంతా కలసి ఆరాధిద్దాము.

(చిన్న శ్రీ.రా.జీయర్)



## పూజారంభము

నిత్యకృత్యములు కాగానే, స్నానానంతరం నిర్మల వస్త్రములను ధరించి, హస్తములు పాదములు కడుగుకొని, పరిశుభ్రమైన స్థానములో పూజా ద్రవ్యములన్నీ సర్దుకొని దగ్గరగ పెట్టుకొని నమస్కరించి.

**ధ్యానమ్ :** వన్దే వైకుంఠ సేనాన్యం దేవం సూత్రవతీ సఖమ్ ।
యద్వేత్ర శిఖర స్పన్దే విశ్వమేత ద్వ్యవస్థితమ్ ॥

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాన్తయే ॥
యస్య ద్విరద వక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతమ్ ।
విఘ్నం నిఘ్నన్తి సతతం విష్వక్సేనం తమాశ్రయే ॥

**ఆచమ్య:-** ఓం అచ్యుతాయ నమః,
ఓం అనంతాయ నమః,
ఓం గోవిందాయ నమః

1. ఓం కేశవాయ నమః
2. ఓం నారాయణాయ నమః
3. ఓం మాధవాయ నమః
4. ఓం గోవిందాయ నమః
5. ఓం విష్ణవే నమః
6. ఓం మధుసూదనాయ నమః
7. ఓం త్రివిక్రమాయ నమః
8. ఓం వామనాయ నమః
9. ఓం శ్రీధరాయ నమః
10. ఓం హృషీకేశాయ నమః
11. ఓం పద్మనాభాయ నమః
12. ఓం దామోదరాయ నమః.

ఈ 12 నామములను చెప్పుచు ఆయాస్థానములలో ఆయా వ్రేళ్ళతో చూపవలెను. (నమస్కరించుము)

ఓమ్ తదేవలగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ।
విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే! తేంఘ్రియుగం స్మరామి॥

యత్రయోగేశ్వరః కృష్ణో యత్రపార్థో ధనుర్ధరః।
తత్ర శ్రీర్విజయోభూతిః ధ్రువా నీతిర్మతిర్మమ॥
ఆపదామప హర్తారం దాతారం సర్వసంపదాం।
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్॥

స్మృతే సకలకల్యాణభాజనం యత్ర జాయతే।
పురుషం తమజం నిత్యం వ్రజామి శరణం హరిమ్॥
సర్వదా సర్వకార్యేషు నాస్తి తేషామమంగళం।
యేషాం హృదిస్థో భగవాన్ మంగళాయతనో హరిః॥
ఇతి నమస్కారం కృత్వా. (అని నమస్కరించి)

## :: సంకల్పము ::

ఓం శుభాభ్యుదయార్థంచ శుభే, శోభనే, మంగళే ముహూర్తే అత్ర పృథివ్యాం, జంబూద్వీపే, భరత వర్షే భరతఖండే, మేరోః దక్షిణదిగ్భాగే, శ్రీరంగస్య ఉత్తర దిక్ప్రదేశే, శ్రీగంగాకావేర్యోః మధ్యదేశే, శోభనగృహే, సమస్తదేవతా భగవద్భాగవతాచార్య సన్నిధౌ,



బ్రహ్మణః ద్వితీయపరార్థే, శ్రీశ్వేతవరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే ప్రథమపాదే, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన, ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే శ్రీ ప్రమాది నామ సంవత్సరే, దక్షిణాయనే భాద్రపదమాసే శుక్లపక్షే చతుర్థ్యాం శుభతిథౌ శుభవాసరే శుభ నక్షత్రే శుభయోగే శుభకరణే ఏవంగుణ విశేషణ విశిష్టాయాం అస్యాం శుభతిథౌ శ్రీభగవదాజ్ఞయా భగవద్భాగవతాచార్య కైంకర్యరూపం సర్వ విఘ్న నివారణార్థం సర్వకార్యేషు విజయ ప్రాప్త్యర్థం శ్రీవిష్వక్సేనారాధనం కరిష్యే" ఇతి సంకల్ప్య. (సంకల్పముచెప్పి కుడి ఉంగరం వ్రేలితో నీటిని తాకవలెను).

## :: ధ్యానం ::

ఓం విష్వక్సేనం సకలవిబుధ ప్రౌఢసైన్యాధినాథం
ముద్రాచక్రే కరతలయుగే శంఖదండే దధానం।
మేఘశ్యామం సుమణి మకుటం పీతవస్త్రం శుభాంగం
ధ్యాయేద్దేవం దళితదనుజం సూత్రవత్యా సమేతమ్॥

"సపరివారాయ సూత్రవత్యాసమేతాయ శ్రీమతే విష్వక్సేనాయ నమః" ఇతి తన్మూర్తిం ధ్యాత్వా.

(మనసులో విష్వక్సేనుని ధ్యానించి).

ఓం "నామమంత్రేణ సేనేశ! ప్రతిమాయాం హితాయ నః।
ఆవాహయామి పూజార్థం కృపయా క్షన్తుమర్హసి ॥

ఇతి ఆవాహ్య (విష్వక్సేనుని పటమునందుగాని, దర్భకూర్చయందుగాని ప్రతిమయందుగాని దోసిలితో తమ్మని చూపుతూ ఆవాహన చేయాలి).

ఓం ఉపచారే ద్వితీయేతు ఆసనే సింహవిష్టరే।
సువర్ణఖచితే శ్రీమన్ సుఖాసీనో భవ స్వయమ్॥

సపరివారాయ సూత్రావత్యా సమేతాయ శ్రీమతే విష్వక్సేనాయ నమః రత్నసింహాసనం సమర్పయామి.

(ఆసనంగాని పుష్పంగాని వేయాలి).

"ఓం యవగంధ ఫలాద్యైశ్చ పుష్పైరభ్యర్చితం జలం।
అర్ఘ్యం గృహాణ! సేనేశ ఉపచారస్య సిద్ధయే"॥

సపరివారాయ సూత్రవత్యాసమేతాయ శ్రీమతే విష్వక్సేనాయ నమః అర్ఘ్యం సమర్పయామి.

(అర్ఘ్యపాత్రలోని తీర్థాన్ని ఉద్ధరిణెలో తీసి చేతికి చూపి 6వ పెద్దపాత్రలో ఉంచాలి. ఉద్ధరిణెను శుద్ధోదకపాత్రలో ఒకసారి ముంచి శుద్ధిచేయాలి) ఇట్లు ప్రతిఉపచారం తర్వాత శుద్ధోదక పాత్రలో శుద్ధి చేస్తూండాలి.



"ఓం శ్యామాకం విష్ణుపర్ణీచ పద్మదూర్వాది వాసితం।
పాద్యం దదామి దేవేశ! గృహాణ కృపయా ప్రభో"॥

సపరివారాయ సూత్రవత్యా సమేతాయ శ్రీమతే విష్వక్సేనాయ నమః పాద్యం సమర్పయామి

(పాద్యపాత్రలో నుండి పాదములకు 2 సార్లు తీర్థాన్ని చూపి 6వ పాత్రలో ఉంచాలి).

"ఓం ఏలాలవంగ తక్కోల జాతీఫల సమన్వితం।
గృహాణాచమనం శుద్ధం అస్మచ్ఛోధన సిద్ధయే॥"

సపరివారాయ సూత్రవత్యా సమేతాయ శ్రీమతే విష్వక్సేనాయ నమః ఆచమనీయం సమర్పయామి.

(ఆచమనపాత్రలోనుండి 3 సార్లు నోటికి తీర్థాన్ని చూపాలి).

ఓం శర్కరామధు సంయుక్త దధిక్షీర సమన్వితం।
ఇదం పంచామృత స్నానం గృహాణ పురుషోత్తమ!"

సపరివారాయ సూత్రవత్యా సమేతాయ శ్రీమతే విష్వక్సేనాయ నమః పంచామృత స్నానం సమర్పయామి.

"ఓం పటీరకర్పూర ముస్తాది కోష్ఠమాంజిష్ఠచంపకైః।
హరిద్రాగంధ సంయుక్తం స్నానీయం ప్రతిగృహ్యతామ్॥

సపరివారాయ సూత్రవత్యా సమేతాయ శ్రీమతే విష్వక్సేనాయ నమః శుద్ధోదకస్నానం సమర్పయామి.

(పుష్పంతో ప్రోక్షణ చేయాలి. ప్రతిమయైన స్నానం చేయించవచ్చు.)

"ఓం కౌసేయపట్టజాదీని హేమాంచలయుతాని చ ।
ధారణార్థం చమూనాథ! వస్త్రాణి ప్రతిగృహ్యతామ్॥

సపరివారాయ సూత్రవత్యా సమేతాయ శ్రీమతే విష్వక్సేనాయ నమః వస్త్రం సమర్పయామి.

"ఓం ధార్యతాం శుభ్రపుండ్రంతు లలాటే శ్వేత మృత్స్నయా
మధ్యే దీపశిఖాకారం శ్రీచూర్ణం సుమనోహరమ్ ॥

సపరివారాయ సూత్రవత్యా సమేతాయ శ్రీమతే విష్వక్సేనాయ నమః దివ్యోర్ధ్వపుండ్రం సమర్పయామి. (బొట్టును నిలువుగ పెట్టాలి)

"ఓం గృహ్యతాముపవీతంతు హేమసూత్ర వినిర్మితమ్॥
నవతంతు సమాయుక్తం బ్రహ్మగ్రంథి విరాజితమ్॥

సపరివారాయ సూత్రవత్యా సమేతాయ శ్రీమతే విష్వక్సేనాయ నమః సువర్ణ యజ్ఞోపవీతం సమర్పయామి.
(యజ్ఞోపవీతం/పుష్పాలు సమర్పించాలి)

"ఓం మలయజం శీతలం గంధ కర్పూరేణ సువాసితం ।
విలేపనం సుర శ్రేష్ఠ! ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్॥



సపరివారాయ సూత్రవత్యా సమేతాయ శ్రీమతే విష్వక్సేనాయ నమః దివ్య శ్రీ చందనం సమర్పయామి॥

"ఓం మకుటం కుండలేచైవ కేయూర కటకే తథా
హారమంగుళికం చైవ రత్నహారం తథైవచ ।
నూపురం కటిసూత్రంచ పాదకంకణ మేవచ
ఏతాన్యపి గృహాణత్వం భూషణాని చమూపతే! ।

సపరివారాయ సూత్రవత్యా సమేతాయ శ్రీమతే విష్వక్సేనాయ నమః సర్వాభరణాలంకారాన్ సమర్పయామి.

"ఓం చంపకాశోకపున్నాగ మాలతీ మల్లికాయుతాం ।
నానావర్ణ సమాయుక్తాం మాలికాం ప్రతిగృహ్యతాం॥

సపరివారాయ సూత్రవత్యా సమేతాయ శ్రీమతే విష్వక్సేనాయ నమః పుష్పహారం సమర్పయామి.

ఓం మల్లికాపారిజాతాది వకుళా పుష్పరాశిభిః ।
పాదయోరర్చనం దేవ! కృపయా ప్రతిగృహ్యతామ్॥

(వివిధపుష్పాలు కాడలు తీసివేసి జాగ్రత్తగ హృదయానికి చూపిస్తూ పూజించాలి)